డబుల్ బెనిఫిట్‌తో

# సింగిల్ పేజీ కథలు

ప్రొద్దుటి నుండి తన రిస్టువాచ్ వంక అప్పటికే ఒక వందసార్లు చూసుకున్నాడు 25 ఏళ్ళ వాసు.

మళ్ళీ మరోకసారి చూసుకున్నాడు. బ్రీఫ్‌కేస్‌ను తీసుకుని 10వ నెంబరు సిటీబస్సు ఎక్కి బట్టలు నలిగిపోకుండా రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు.

రైల్వేస్టేషన్‌లో మామూలుకన్నా జనం చాలామంది ఉన్నారు. పండుగ రోజులేమో ప్లాట్‌ఫాం నిండుగా అందమైన అమ్మాయిలు అటూఇటూ తిరుగుతూ హడావుడి చేస్తున్నారు.

వాసు రిజర్వేషన్ ఛార్ట్ దగ్గరికి వెళ్ళాడు. చార్ట్‌లో తన పేరుతోపాటు

చిలకలపూడి సత్యనారాయణ
నెం. 8, పులియూర్, 1వ లేన్
రెండవ మెయిన్‌రోడ్డు
కోడంబాకం, మద్రాసు-600 024.

## బెర్త్ నెంబర్

తనతో పాటు 'క్యూ'లో తన ముందు నిలబడి తన ముందు బర్త్ రిజర్వ్ చేసుకున్న ఇరవైఏళ్ళ అతి సుందరమైన అమ్మాయి పేరు ఏమిటో చూడాలన్న కుతూహలం.

చార్ట్ వచ్చింది. "ఎస్-6" కంపార్ట్‌మెంట్‌లో బర్త్ నెంబరు 25 మిస్.కల్యాణి, 'ఫ్-21' బర్త్ నెంబరు 26 మిస్టర్ వాసు, ఎం. 25 అని వుంది. 'అమ్మయ్య' అనుకున్నాడు.

వెంటనే ప్లాట్‌ఫాంలోకి వచ్చాడు.

అప్పుడే తను ఎక్కబోయే ట్రైన్ వస్తున్నట్లు అనౌన్సర్ చెపుతున్నాడు. ఆనందం ఎక్కువైంది. ట్రైన్ వచ్చింది. గబగబా 'ఎస్-6' కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కి తన బర్త్ 26లో కూర్చున్నాడు వాసు.

"ఎక్స్‌క్యూజ్‌మీ" స్వీట్ వాయిస్ వినబడింది. అడ్డంగా పెట్టుకున్న కాళ్ళు జరిపి తలెత్తి చూశాడు. 'అబ్బ ఎంత అందం' అనుకున్నాడు.

"మీ బర్త్" అడిగేడు వాసు 'నెంబరు 26' చెప్పింది మిస్ కల్యాణి.

సంశయంగా అడిగేడు "మీరు ఏ ఊరు...". "మద్రాసు" మిస్ కల్యాణి చెప్పింది.

"ఆ" అన్నాడు వాసు.

"లేవరా., ట్రైనుకి టైమ్ అవుతోంది" అమ్మ కుదుపు అప్పుడు తెలిసింది వాసుకి, తను ఇంతసేపూ కల కన్నాడని. గబగబా లేచి రిస్టువాచికేసి చూశాడు. టైమ్ ఐదు అయింది. వెంటనే లేచి తనకు నచ్చిన డ్రస్సు తీసుకుని మధ్యాహ్నమే రెడీ చేసుకున్న బ్రీఫ్‌కేస్ తీసుకుని, 10వ నెంబరు సిటీబస్సు ఎక్కి బట్టలు నలగకుండా స్టేషన్ చేరాడు. సరాసరి రిజర్వేషన్ చార్టు దగ్గరికి వెళ్ళాడు. చార్టు చూసి నిరుత్సాహపడ్డాడు. కారణం బర్త్ నెం. 25 మిసెస్ పర్వతమ్మ, ఎఫ్-66. ఎండిఎస్, బర్త్‌నెంబర్ 26, మిస్టర్ వాసు, ఎం- 25, ఎండిఎస్ అని వుంది.

*

## అనుమానం

అద్దాల విశాల
W/o. అద్దాల జనార్దనరావు
క్వార్టర్ నెం.ఎ-3, వంశధార కాలనీ,
శ్రీకాకుళం – 532 002.

రామం సీతల పెళ్ళి అయి నాలుగు సంవత్సరాలైంది. వాళ్ళ దాంపత్యం మూడుపూవులు ఆరు కాయలుగా సుఖంగా సాగిపోతోంది.

కానీ మధ్య మధ్యలో మాత్రం మోహన్ తమ ఇంటికి వచ్చినప్పుడంతా అనుమానం అనే పురుగు రామం బుర్రను తొలిచేస్తోంది.

మోహన్‌ది కూడా సీత వాళ్ళ కన్నవారి ఊరే. ఉద్యోగరీత్యా అతను ఈ ఊళ్లోనే వుంటున్నాడు. తీరిక దొరికినప్పుడల్లా సీతను చూడడానికి వస్తుంటాడు. పూలు, పళ్లు, స్వీట్సు తెస్తుంటాడు. సీత సీత అంటూ అభిమానాన్ని కురిపిస్తుంటాడు.

ఇదంతా రామంకి కంటగింపుగా వుంది. ఒకే ఊరి వాళ్ళయినంత మాత్రాన ఇలా రాసుకుపూసుకు తిరగడమేమిటి వారిరువురి మధ్య ఏ విధమైన సంబంధంలేనప్పుడు అని రామం ఆలోచన, అనుమానం.

అయితే రామం మనసులో వ్యధను కనిపెట్టింది సీత. అయినా మోహన్ని ఇంటికి రావద్దని చెప్పి అతనిని బాధపెట్టలేదు. అలాగని మోహన్ సంగతి భర్తకు చెబితే ఎలా రిసీవ్ చేసుకుంటారో? కన్నవారు మోహన్ విషయం తన పెళ్ళికి ముందు దాచిపెట్టడం వలన తను ఇటువంటి సమస్యలో ఇరుక్కుంది.

"తెల్లవారితే భగినీహస్త భోజనం రోజు. మా చెల్లెలింటికి వెళతాను. నాకోసం వంట చెయ్యకు" అని చెప్పాడు సీతతో.

"భగినీ హస్త భోజనం" అనే మాట వినేసరికి సీతకు మెరుపులాంటి ఆలోచన వచ్చింది.

"ఏమండి నేను కూడా రేపు మా అన్నయ్యను భోజనంకి పిలుస్తాను" అంది. రామం ఆశ్చర్యపోయాడు. మీ అన్నయ్య కలకత్తాలో ఉన్నాడుగదా అంత దూరంనుండి రేపు ఎలా రాగలడు" అని అన్నాడు.

"ఆ అన్నయ్యను కాదండి. మోహన్‌ని పిలుస్తాను. మోహన్ కూడా మా అన్నయ్యేనండి. మా నాన్నగారు ఒకామెను చేరదీస్తే పుట్టినవాడండి మోహన్. అందుకే అతనికి నేనంటే అభిమానం. మన పెళ్ళికి ముందే మీకు ఈ విషయం తెలిస్తే మా సంబంధం చేసుకోవడానికి నిరాకరిస్తారని మావాళ్లు మీకు తెలియచెప్పలేదు" అంది సీత.

ముందు తెల్లబోయి తరువాత తన ఊహలు తల్లక్రిందులయినందుకు సంతోషించాడు రామం.

*

## నైజం

వి.తిరుమలరెడ్డి
మందరం పోస్టు,
రాజంపేట మండలం,
కడప జిల్లా – 516 126.

ఆ బస్సు కూడా ఆపకుండా పోయేసరికి చిర్రెత్తుకొచ్చింది రాజుకు. అది ఏదో బస్సు ఆపకుండా పోవడం.

వెధవలు ఫుట్‌బోర్డుపైన్నే అతుక్కుపోక లోపలికి తగలడితే వీళ్ళ బాబుగాడి సొమ్మేం పోతుందో. ఫుట్‌బోర్డుని వీళ్ళ బాబుగాడి స్వార్జితంలా భావిస్తారు. బసెక్కగానే డ్రైవర్లకుముందే ఒళ్ళు బరువు బస్సు ఆపాలంటే. ఎవరో కొంతమంది ఉత్తమ డ్రైవర్లుంటే వాళ్ళు మాత్రమేం చేయగలరు.

ఒకసారికాదు వందసార్లు చెప్తారు ఫుట్‌బోర్డు రాయుళ్ళని లోపలికి జరగమని. అస్తమానం పాసింజర్లతో పోట్లాడాలంటే వాళ్ళు మనుషులే కదా. నాకేగనక పవర్సుంటే ఈ ఫుట్‌బోర్డు గాళ్ళందరికీ మూకుమ్మడిగా ఉరిశిక్ష వేసేసుందును! ఇంకా చడామడా తిట్టుకున్నాడు రాజు.

వాచ్‌కేసి చూసుకున్నాడు అరవ య్యోసారి అసహనంగా. ఆరుగావస్తోంది. ఇంకో పదినిముషాల్లో బస్సొచ్చి ఆపకపోతే అమ్మో ఇంకేమన్నావుందా

ఈ పేజీల్లో కథ ప్రచురిస్తే చాలు. మీకు కథలు రాయడం వచ్చేసినట్టే! అంటే రచయితగా, రచయిత్రిగా మీ భవిష్యత్తుకు ఈ పేజీ సోపానమనుకోండి. రచయి(త)త్రులకు రెమ్యునరేషన్‌తోపాటు ఆంధ్రభూమి ప్రశంసాపత్రం ప్రత్యేకంగా లభిస్తుంది! ఈ పేజీకి మీ రైటింగ్‌లో ఒక పేజీ మాత్రమే వుండాలి.